
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి
ములుగు
శనివారం 27 ఏప్రిల్ 2024





పరిశీలన పూర్తి

- వరంగల్‌లో పది, మహబూబాబాద్‌లో ఐదుగురి నామినేషన్ల తిరస్కరణ
- 29న నామినేషన్ల ఉపసంహరణ
- ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్యే పోటీ!

వరంగల్ కలెక్టరేట్/ మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం జరిగింది. ఈనెల 18న నోటిఫికేషన్‌తో ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం 25వతేదీతో ముగిసింది. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో 10, మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఐదుగురి నామినేషన్లను తిరస్కరించారు. వరంగల్ లోకసభ స్థానానికి వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు కలిపి మొత్తం 58 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వారిలో 48 మంది నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. పరిశీలనలో 10 మంది అభ్యర్థుల నామినేషన్లు పలు కారణాలతో తిరస్కరణకు గురయ్యాయని వెల్లడించారు. ఇక మహబూబాబాద్ నియోజకవర్గానికి గాను మొత్తం 30మంది అభ్యర్థులు 56సెట్ల నామినేషన్లు వేయగా సరైన పత్రాలు సమర్పించని కారణంగా ఐదుగురికి చెందిన 11సెట్ల నామినేషన్లను తిరస్కరించారు.

వరంగల్‌లో తిరస్కరణకు గురైన అభ్యర్థులు

- బీజేపీ నుంచి నామినేషన్ వేసిన కొండేటి శ్రీధర్ ఫాం-ఎ, ఫాం-బి సమర్పించకపోవడంతోపాటు ఓటరు ప్రతిజ్ఞ చేయకపోవడంతో నామినేషన్‌ను తిరస్కరించినట్లు అధికారులు వెల్లడించారు.
- భారత్ రాష్ట్ర సమితి తరఫున నామినేసన్ వేసిన అందే యాకయ్య ఫాం-ఎ, ఫాం-బి సమర్పించకపోవడం, ఒక్కరే ప్రాతిపాదించడం, రెండో సెట్‌లో ప్రతిపాదించిన వారి పేర్లు అనుమానాస్పదంగా ఉండటంతో తిరస్కరించారు.
- ఆమ్‌ఆద్మీ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పాల్వాయి లక్ష్మీనారాయణ ఫాం-ఎ, ఫాం-బి సమర్పించకపోవడంతోపాటు అసంపూర్తిగా అఫిడవిట్ దాఖలు చేయడంతో తిరస్కరణకు గురయ్యారు.
- స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేసిన గాదె సురేశ్, సీనపెల్లి శంకర్, నద్దునూరి సంపత్, యాసారపు కర్ణాకర్, సి.ప్రభాకర్ అసంపూర్తి అఫిడవిట్ సమర్పించిన కారణంగా నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఇక స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాతంగి కావ్యశ్రీని ప్రతిపాదించిన వారి పేర్లు ఓటరు జాబితాలో లేకపోవడం, అసంపూర్తి అఫిడవిట్ కారణంగా తిరస్కరించారు.

మహబూబాబాద్‌లో...

కాంగ్రెస్ తరఫున నామినేషన్లు వేసిన పోరిక సాయికిరణ్, లకావత్ లక్ష్మీనారాయణ, బీజేపీ నుంచి నామినేషన్ వేసిన జాటోత్ జమున, స్వంత్రులుగా నామినేషన్లు వేసిన జర్పుల లింగ్యానాయక్, జాటోత్ చక్రవర్తి తిరస్కరణకు గురయ్యారు. పలుకారణాల రీత్యా వీరి నామినేషన్లను తిరస్కరించినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రధాన పార్టీల మధ్యే పోటీ

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుండగా.. పోటీ మాత్రం ప్రధాన పార్టీల మధ్యే ఉండనుందన్న విషయం ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో అర్థమవుతోంది. ఇటు వరంగల్, అటు మానుకోట లోకసభ స్థానాల్లో నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ ఉండనుంది. వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య, బీజేపీ నుంచి అరురి రమేష్, బీఆర్ఎస్ నుంచి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ పోటీ పడుతున్నారు. వీరు ఒకటి కన్నా ఎక్కువ నామినేషన్ల సెట్లను దాఖలు చేశారు. పరిశీలన అనంతరం ఈ ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అలాగే మహబాబాద్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాంనాయక్, బీజేపీ అభ్యర్థిగా అజ్మీరా సీతారాంనాయక్, బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత ఢీ కొంటున్నారు. ఈ క్రమంలో రెండు నియోజకవర్గాల్లోనూ పోటీ రసవత్తరంగా మారనుండగా.. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. అయితే నామినేషన్ల ప్రక్రియ మొదలవక ముందు నుంచే అభ్యర్థులు, ఆయా పార్టీల నేతలు ప్రచారాన్ని మొదలు పెట్టి.. ఇప్పటికే ఒక విడత ప్రచారాన్ని ముగించారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల ప్రచారం మరింత జోరందుకోనుంది.

29న ఉపసంహరణ

పరిశీలన ప్రక్రియ పూర్తవడంతో ఇక అందరి దృష్టి ఈనెల 29వ జరిగే నామినేషన్ల ఉపసంహరణపై పడింది. ఆ రోజున ఎవరెవరు తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటా రోనన్న ఉత్కంఠ అందరిలోనూ కనిపిస్తోంది. అయితే ప్రధాన పార్టీల అభ్యర్థులు వారికి దగ్గరగా ఉన్న స్వతంత్రులు, ఇతర పార్టీల అభ్యర్థులు కొందరిని బుజ్జగిస్తున్నట్లు సమచారం. స్వతంత్ర, ఇతర పార్టీల నుంచి పోటీలో ఉండే అభ్యర్థులు ఓట్లను చీల్చే ప్రమాదం ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కొందరిని నామినేషన్లు ఉపసంహరించునేలా మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. 29న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బరిలో ఎంత మంది నిలుస్తారనే విషయంపై స్పష్టత రానుంది.



అభ్యర్థులతో మాట్లాడుతున్న వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

బాబు మోహన్ నామినేషన్ తిరస్కరణ



వరంగల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన పల్లి బాబు మోహన్ నామినేషన్‌లో ప్రతిపాదకుల పేర్లు ప్రస్తావించినా వారెవరూ సంతకాలు చేయలేదు. అలాగే అఫిడవిట్‌లోనూ సరైన వివరాలు నమోదు చేయకపోవడంతో అధికారులు ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు.

నిబంధనలు విస్మరిస్తే కేసులు నమోదు

- అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించొద్దు
- రూ.50వేలకు మించి తీసుకెళితే ఆధారాలు చూపించాల్సిందే..
- తనిఖీల్లో రూ.2 కోట్లు సీజ్
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

7

ప్రణాళికాబద్ధంగా తాగునీరు అందించాలి

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక కమిషనర్ షఫీవుల్లా



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక కమిషనర్ షఫీవుల్లా

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 26: జిల్లా ప్రజలకు ప్రణాళికాబద్ధంగా తాగునీటిని అందించేందుకు అధికారులు కృషి చేయాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీవుల్లా అన్నారు. నర్సరీల్లోని మొక్కలకు నిరంతరం నీరు సమృద్ధిగా అందించాలన్నారు. అదనపు కలెక్టర్ పి.శ్రీజ, డీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి కలెక్టరేట్‌లో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. పలు అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీరు అందించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు నర్సరీల పెంపకంపై యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, నర్సరీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తాగునీరు సరఫరా, నర్సరీ ప్లాంటేషన్ పెంపకంలో గ్రామస్థాయిలో సమస్యలు తలెత్తితే వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్ల కమ్యూనిటీ సోప్‌పిట్స్ ఏర్పాటు చేయాలని, గ్రామాల్లోని వ్యర్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా సెగ్రిగేషన్ షెడ్లలో జమచేయాలని అన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయాలన్నారు. ఏదైనా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించకపోతే ఆస్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులు ఉపాధిహామీ పనుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో ప్రతి గ్రామం నుంచి రోజువారీగా 150 మంది కూలీలు పాల్గొనేలా చూడాలని, వారికి రూ.250 కూలి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పని ప్రదేశాల్లో తప్పకుండా షెడ్‌నెట్స్, తాగునీరు, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో ఈజీఎస్ ఏపీడీ వెంకటనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, గ్రామాల ప్రత్యేక అధికారులు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

ఓరుగల్లు.. ఉద్దండులు

ప్రధాని పీఠాన్ని అధిరోహించిన పీవీ

కేంద్ర పౌరసరఫరాల మంత్రిగా కమాలొద్దీన్ అహ్మద్

మరో కేంద్ర మంత్రిగా బలరాం నాయక్

వివరాలు7వ పేజీలో...

గంజాయి తాగుతూ పట్టుబడ్డ ఆరుగురు

వాజేడు, ఏప్రిల్ 26: గంజాయి సేవిస్తూ పోలీసులకు ఆరుగురు పట్టుబడ్డారు. వీరిలో ముగ్గురు యువకులు, ముగ్గురు మైనర్లు ఉన్నారు. వెంకటాపురం సీఐ బండారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుమ్మడిదొడ్డిలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్డు వద్ద శుక్రవారం పలువురు గంజాయి సేవిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో దాడులు నిర్వహించగా ఆరుగురు పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద ఒక కిలో గంజాయి లభ్యమైంది. పట్టుబడ్డవారిలో మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన కారం జయంత్, గుమ్మడిదొడ్డికి చెందిన బోదెబోయిన వినయ్, మురుమూరు కాలనీకి చెందిన మడకం పవన్‌తోపాటు మరో ముగ్గురు మైనర్లు ఉన్నారు. విచారణ అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేశారు. సుమారు రూ25 వేల విలువ చేసే గంజాయితోపాటు మూడు స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. దాడుల్లో సీఐ వెంట వాజేడు ఎస్సై వెంకటేశ్వర్‌రావు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

భానుడి భగభగ



- వరంగల్ ఉర్సులో అత్యధికంగా 45 డిగ్రీలు
- గతేడాది ఇదే రోజు కంటే 8.9 డిగ్రీలు అధికం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి

హనుమకొండ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : భానుడు భగభగమంటున్నాడు. మూడు రోజులుగా ఎండలు మరింత మండుతున్నాయి. దీనికి తోడు తీవ్ర వడగాలులు, ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో శుక్రవారం సరాసరి గరిష్ఠ పగటి ఉష్ణోగ్రత 45డిగ్రీలుగా నమోదైంది. గతేడాది ఇదే రోజున నమోదైన ఉష్ణోగ్రతకు 8.9డిగ్రీలు అత్యధికంగా నమోదైంది. ఇది అసాధారణ పరిస్థితిగా వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇక శుక్రవారం వరంగల్ జిల్లా ఉర్సు ప్రాంతంలో రికార్డు స్థాయిలో 45డిగ్రీలు నమోదవగా.. మహబూబాబాద్ జిల్లా మరిపెడలో 44.5డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొయ్యూరులో 44.6డిగ్రీలు, ములుగు జిల్లాలో 44.5 డిగ్రీలు, హనుమకొండలో 44.3 డిగ్రీలు, జనగామ జిల్లాలో 43.2 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. అయితే వరంగల్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడం జిల్లా చరిత్రలో ఇదే మొదటిసారి కాగా గతేడాది ఇదే తేదీన వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో అత్యధికంగా 36.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కానీ ఈ సారి ఎన్నడూ లేనంతగా ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవడం గమనార్హం. జయశంకర్ భూపాపల్లి జిల్లా మహదేవ్ పూర్‌లో గతేడాది అత్యధికంగా 37.1 డిగ్రీలు నమోదైతే ఈ సారి కొయ్యూరులో అత్యధికంగా 44.6 డిగ్రీలు నమోదైంది. మహబూబాబాద్ జిల్లానూ ఇదే పరిస్థితి ఉంది. గతేడాది ఇదే రోజు కొమ్ముల వంచలో 37.6 డిగ్రీలు నమోదైతే శుక్రవారం మరిపెడలో 44.5డిగ్రీలు అంటే 7.1డిగ్రీలు అధికంగా నమోదైంది. ఈ ఎండల తీవ్రత మరో నాలుగు రోజుల వరకు ఇలాగే ఉండవచ్చునని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వడగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

రాహుల్‌ను ప్రధాని చేయాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్‌ను గెలిపించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

గోవిందరావుపేట, ఏప్రిల్ 26: రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి మండలంలో మంత్రి పర్యటించారు. మచ్చాపూర్ గ్రామ శివారులో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి, వారి బాగోగులు తెలుసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు, పంచవర్ష ప్రణాళికలు, ప్రాజెక్టులు, రాజాభరణాల తొలగింపు, బ్యాంకింగ్ వ్యవస్థ, భూసంస్కరణల చట్టం, పేదలకు భూముల పంపిణీ, వ్యవసాయాభివృద్ధి, భారీ, మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పడం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, లక్షరూపాయల పంట రుణమాఫీ, ఆహారభద్రతచట్టం, అటవీ హక్కులచట్టం, ఇందిరాక్రాంతి పథం, డ్వాక్రా రుణాలు, పేదల అభివృద్ధి కోసం ఎన్నో అత్యుత్తమ పథకాలు రూపొందించిందని వివరించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకులు, ఇంధనం ధరలను పెంచి జీఎస్టీ ద్వారా పేదల నడ్డివిరుస్తూ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల చేతిలో దేశం భవితవ్యాన్ని తాకట్టు పెట్టిందని ఆరోపించారు. మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ మారణహోమం సృష్టించేందుకు ఆ పార్టీ నేతలు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కిన నరేంద్రమోదీ పదేళ్లు కావస్తున్నా ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని ఆరోపించారు. తాతల దగ్గరి నుంచి ధనిక కుటుంబమైన రాహుల్‌గాంధీ కుటుంబం ప్రజాసేవ కోసం పనిచేస్తున్నారని అన్నారు. దేశానికి రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే మనమందరం చేతిగుర్తుకు ఓటువేసి మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. బలరాంనాయక్ ఇంతకుముందు కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని, ఆయన హయాంలోనే ఎన్నో జాతీయ రహదారులు, వంతెనల నిర్మాణం జరిగిందని అన్నారు. తాను మూడు నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి మండలానికి రూ.3కోట్ల నిధులు తీసుకొచ్చి రోడ్లు వేయించానని, రూ.10కోట్లతో గోవిందరావుపేట మండలంలోని కోటగడ్డ, దుంపెల్లిగూడెం, రంగాపూర్ రోడ్ల పనులతోపాటు అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తోపాటు జిల్లా, మండల, గ్రామ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మచ్చాపూర్‌లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గోవిందరావుపేటతోపాటు రాఘవపట్నం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయితోపాటు వంద మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పస్రా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి భూక్య సుమలత కూడా కాంగ్రెస్‌లో చేరారు.

చిన్న కాళేశ్వరం రిజర్వాయర్ల పనుల ప్రారంభం

కాటారం, ఏప్రిల్ 26: కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు)లో భాగంగా చెరువుల మరమ్మతు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రాజెక్టు పనులు గత 15 ఏళ్ల క్రితం నిర్మాణపు పనులు నిలిచిపోయాయి. అలాగే రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలతో కాటారం, మల్హర్ మండలాల్లోని వీరాపూర్ శివశంకర్ ప్రాజెక్టు, గూడూరు ఊరచెరువు, రుద్రారం చెరువులు తెగిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. అధికారంలోకి వస్తే ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో పనులను ప్రారంభించాలని సంకల్పించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో కాంట్రాక్ట్ నిర్వహణ మెగా సంస్థ ప్రాజెక్టు పనులు చేయడానికి రంగంలోకి దిగింది. ఇరిగేషన్ ఈఈ యాదగిరి నేతృత్వంలో డీఈఈలు పరశురాంగౌడ్, ఉపేందర్, ఏఈలతో కలిసి చెరువుల మరమ్మతులను చేపట్టారు.



తెగిన వీరాపూర్ చెరువు వద్ద మరమ్మతు పనుల్లో అధికారులు

మహిళలు సంఘటితమైతే విజయం సునాయసం

నా విజయాన్ని మహిళా లోకానికి అంకితమిస్తా...

వరంగల్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి అరూరి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 26 : మహిళలు సంఘటితమైతే బీజేపీ సునాయసంగా విజయం సాధిస్తుందని వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం హంటర్‌రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్‌లో మహిళ శక్తి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా అరూరి రమేశ్ మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలో మహిళ శక్తిని పెంపొందించడంతో పాటు రక్షణ కల్పించడంలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. 'భేటీ బచావో... భేటీ పడావో' అంటూ బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. చాయ్‌వాలా స్థాయి నుంచి వచ్చిన మోదీ పేదింటి మహిళలు వంట చేయడానికి ఇబ్బందులు పడొద్దని ఉచిత గ్యాస్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఏ విధంగా రక్షణ ఉండే మోదీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తున్నారో ఆడబిడ్డలు ఆలోచన చేయాలన్నారు. మహిళ సంఘాల భవనాలతో పాటు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళల స్వయం ఉపాధికి కృషి చేసిందన్నారు. బూత్ స్థాయిలో మహిళలు మోదీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించి బీజేపీకి ఓటు వేసేలా పని చేయాలన్నారు. మీ బిడ్డగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తన విజయం మహిళా లోకానికి అంకితం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంట రవికుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణారెడ్డి, హనుమకొండ మహిళా మోర్చా అధ్యక్షురాలు రత్నలక్ష్మీ, వరంగల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కళ్యాణి, కార్పొరేటర్స్ అనిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



పబ్లిక్‌గార్డెన్‌లో వాకర్స్‌తో మాట్లాడుతున్న అరూరి రమేశ్



మహిళ శక్తి సమ్మేళనంలో మాట్లాడుతున్న అరూరి

దేశాభివృద్ధి కోసం ప్రజలు మోదీని కోరుకుంటున్నారు...

దేశాభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు మోదీ పాలనను కోరుకుంటున్నారని అరూరి రమేశ్ అన్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని వాకర్స్‌తో మార్నింగ్ వాక్ చేస్తూ బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాటాడుతూ 10 సంవత్సరాల నుంచి మోదీ నేతృత్వంలో దేశం సురక్షితంగా, సుభిక్షంగా ముందుకు సాగుతుందని, మరో సారి మోదీని ఆశీర్వదిస్తే దేశాన్ని ప్రపంచానికి దిక్సూచిగా మారుస్తాడన్నారు. ఇప్పటికే నరేంద్రమోదీ స్మార్ట్‌సిటీ, అమృత్ పథకంతో పాటు కాజీపేటలో రైల్వే వ్యాగన్ ఏర్పాటు చేయడం జరిగిందని, మీ ప్రతినిధిగా వరంగల్ నుంచి లోక్‌సభకు పంపిస్తే వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధర్మారావు, జిల్లా అధ్యక్షురాలు పద్మ, సుభాష్, రావుల కిషన్, మహేందర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

WANTED TEACHERS

Maths : 7th to 10th Classes B.Sc., B.Ed / M.Sc., B.Ed.
Science and Biology : 6th to 9th Classes B.Sc., B.Ed / M.Sc., B.Ed.
Social Studies : 6th to 10th Classes B.A., B.Ed / M.A., B.Ed.
(E.V.S) Environmental Science : 1st to 5th Classes B.A., B.Ed / T.T.C
English : 4th to 7th Classes B.A., B.Ed
Pre-Primary Trained Teachers (Montessori)

NOTE : CANDIDATES MUST FROM ENGLISH MEDIUM BACKGROUND.
SALARIES WILL BE NEGOTIABLE
WALK IN INTERVIEW WITH ORIGINAL CERTIFICATES on 27-04-2024 and 29-04-2024 from 9.00 am to 1.00 pm.

BHARATI VIDYA BHAVAN HIGH SCHOOL
Vidyaranyapuri, Near K.U. 'X' Road, Hanumakonda.

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

మే 6 నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 26 : కాకతీయ యూనివర్సిటీ బీఏ, బీకాం, బీఎస్సీ ఇతర డిగ్రీ కోర్సుల రెండవ, నాలుగవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు మే 6వ తేదీ నుంచి జరుగుతాయని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎం.తిరుమలదేవిలు శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు.

● బీఏ, బీఏ(లాంగ్వేజెస్) బీకాం, బీఎస్సీ రెండో సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 6, 8, 10, 16, 18, 21, 24, 27 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు.

● బీఏ, బీఏ (లాంగ్వేజెస్) బీకాం, బీఎస్సీ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 7, 9, 15, 20, 22, 25, 28,. తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

● బీఏ, బీఏ (లాంగ్వేజెస్) బీకాం, బీఎస్సీ రెండో సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 6, 8, 10, 16, 18, 21, 24, 27, 29, 31, జూన్ 1, 7, 11 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

● కేయూ పీడీసీ మొదటి, రెండో ఏడాది తెలుగు పరీక్షలు మే 8 నుంచి జరుగుతాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే రెండో ఏడాది పరీక్షలు మే 15వ తేదీ నుంచి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని వారు వెల్లడించారు.

కేయూ దూరవిద్య డిగ్రీ, పీజీ కోర్సుల ఫీజుల గడువు 15

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 26: కేయూ దూరవిద్య కేంద్రం డిగ్రీ రెండో ఏడాది, మూడో ఏడాది టర్మ్ ఫీజులను మే 15వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామ చంద్రం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పీజీ ఫైనల్ ఇయర్ కోర్సుల టర్మ్ ఫీజులను మే 24వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చని అన్నారు. ఫీజుల వివరాలు కేయూ దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇతర వివరాలకు 0870 -2461480 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'సుమతిరెడ్డి'లో అలరించిన 'రిథమ్'



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

హసన్‌పర్తి, ఏప్రిల్ 26: మండలంలోని అనంతసాగర్ వద్ద గల సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరుగుతున్న రిథమ్ సాంస్కృతిక ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది. హైదరాబాద్‌కు చెందిన త్రియారి బ్యాండ్ బృందంచే హిందీ, తెలుగు సినీ గీతాలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సినీ గీతాలకు విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో కేరింతలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ.రాజశ్రీరెడ్డి, కన్వీనర్ డాక్టర్ పుష్పలత, ఇ.సుదర్శన్, కె.మహేందర్, ఏవో వేణుగోపాలస్వామి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిఖార్సయిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లోనే..

▶▶ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మడికొండ, ఏప్రిల్ 26 : మడకొండలోని 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి ఆధ్వర్యంలో ఆమె ఇంటి ఆవరణలో శుక్రవారం 64, 46 డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 28న కేసీఆర్ రోడ్‌షో సందర్భంగా అన్ని బూత్ కమిటీలను పునరుద్ధరించాలని మండల కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులకు సూచించారు. డివిజన్‌లో తాలు అంతా పోయిందని ప్రస్తుతం ఉన్న వారు నిఖార్సయిన కార్యకర్తలని పేర్కొన్నారు. వారికి తగిన బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మునిగెల రాజుముదిరాజ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ADVANCE BOOKING OPENS
మే 1న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అతి త్వరలో బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
స్వప్న 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
ABHIMANA THEATRE THROUGH V.R.KOLLI 9849761038

SUPER HIT నేడే చూడండి



శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
CONTACT NO: 9290524744

ప్రపంచవ్యాప్తంగా మే 1న బ్రహ్మాండమైన విడుదల
నేటి నుండి అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును
Ace Director Shankar, Music Maestro A.R.Rahman, Indian Michael Jackson
Prabhudeva కలయికతో వస్తున్న Block Buster Re-Release



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ ఎ.ఎం.బి - గచ్చిబౌలి ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
CMR PRODUCTIONS

అతి త్వరలో బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
GLOBAL CINEMAS RELEASE

BLOCKBUSTER HIT నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00 భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఆంధ్రజ్యోతి
శనివారం 27 ఏప్రిల్ 2024
7 www.andhrajyothy.com

గడువులోపు ఓటరు స్లిప్పుల పంపిణీ
పూర్తి చేయాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఆర్డీవో ఆఫీసులోని స్ట్రాంగ్‌రూంను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 26 : లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియను గడువులోగా పూర్తిచేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రాంనగర్‌లోని 225, 237 పోలింగ్ కేంద్రాలు, లష్కర్ బజార్‌లోని 18వ పోలింగ్ కేంద్రం పరిధిలో జరుగుతున్న ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియను కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంబంధిత ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్‌లను బీఎల్‌వోలు అందజేయాలని అన్నారు. ఓటరు సమాచార స్లిప్‌లను ఓటర్లు, సంబంధిత కుటుంబ సభ్యులకు అందించాలని సూచించారు. ఏక మొత్తంలో ఎవరికి కూడా ఓటరు సమాచార స్లిప్‌లను అందించొద్దన్నారు. అనంతరం గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

హనుమకొండ ఆర్డీవో కార్యాలయం సందర్శన

హనుమకొండ ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన పోలింగ్ సామాగ్రి కిట్లను పరిశీలించిన వాటి వివరాలను ఆర్డీవోను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, స్థానిక తహసీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ కృష్ణ, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు రాకేష్, శ్యాంసుందర్, బీఎల్‌వోలు ఉన్నారు.

ఓరుగల్లు.. ఉద్దండులు

- ప్రధాని పీఠాన్ని అధిరోహించిన పీవీ
- కేంద్ర పౌరసరఫరాల మంత్రిగా కమాలొద్దీన్ అహ్మద్
- మరో కేంద్ర మంత్రిగా బలరాం నాయక్



హనుమకొండ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : వరంగల్, మహబూబాబాద్‌తో పాటు రద్దయిన హనుమకొండ లోకసభ స్థానాల నుంచి ఎన్నికై పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేతలు కేంద్ర మంత్రులుగా తమ సత్తా చాటారు. కీలక శాఖల బాధ్యతలను చేపట్టిన వీరు తమదైన శైలిలో ఉన్నతంగా రాణించారు. ఓరుగల్లు ఖ్యాతిని యావద్దేశానికి చాటారు.

పీవీ నర్సింహారావు :

రద్దయిన హనుమకొండ లోకసభ స్థానం నుంచి వరుసగా రెండు సార్లు గెలుపొందిన పీవీ నర్సింహారావు ప్రధాన మంత్రి పీఠాన్ని అధిష్ఠించి ఓరుగల్లు ఖ్యాతిని నలుదిశలా చాటారు. పీవీ 1977 ఎన్నికల్లో ఎన్నికై మొదటి సారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. కాంగ్రెస్ పక్షాన పోటీ చేసిన ఆయన బీఎల్‌డీ అభ్యర్థి పి జనార్దన్‌రెడ్డిపై 77,683 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆ తర్వాత ఇదే నియోజకవర్గం నుంచి 1980లో మరో సారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ యూ నుంచి బరిలో నిలిచిన ఇదే ప్రత్యర్థి పి జనార్దన్ రెడ్డిపై రెండింతలకుపైనా అంటే 1,62,949 ఓట్ల మెజారిటీతో మరో సారి విజయం సాధించారు. 1977లో హనుమకొండ నుంచి ఎంపీగా గెలిచినపీవీ పార్లమెంట్ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1980 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి రెండోసారి గెలిచిన తర్వాత విదేశాంగా మంత్రిగా, కేంద్ర హోంశాఖ మంత్రిగా పదవులు నిర్వహించారు. అయితే 1984 ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. దేశమంతా కాంగ్రెస్ గెలిచినా ఇక్కడ మాత్రం బీజేపీ అభ్యర్థి సి జంగారెడ్డి చేతిలో ఆయన పరాజయం చవిచూడాల్సి వచ్చింది. ఈ ఓటమితో రాజకీయంగా పీవీ వరంగల్‌కు దూరమయ్యారు. మళ్లీ ఆ తర్వాత ఎప్పుడు ఆయన ఇక్కడి నుంచి పోటీ చేయలేదు. 1984 ఎన్నికల్లో మహారాష్ట్రలోని రామ్‌టెక్ నుంచి కూడా పోటీ చేసిన పీవీ అక్కడ విజయం సాధించారు. కేంద్రంలో రక్షణశాఖ మంత్రిగా, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిగా, విదేశాంగ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1989 ఎన్నికల్లో ఇదే రామ్‌టెక్ నుంచి మరో సారి గెలిచారు. విదేశీ వ్యవహారాలు, పార్లమెంట్ సంప్రదింపుల కమిటీసభ్యులుగా, ఆ తర్వాత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పని చేశారు. 1991 జూన్ 21న అనూహ్యంగా ఆయన ప్రధాన మంత్రి పీఠాన్ని అధిష్ఠించారు.

కమలొద్దీన్ అహ్మద్ :

వరంగల్ నుంచి పార్లమెంట్‌లో రాణించిన మరో నేత కమాలొద్దీన్ అహ్మద్. హనుమకొండ లోకసభ స్థానం నుంచి వరుసగా మూడు సార్లు గెలిచి రికార్డు సృష్టించారు. కమలొద్దీన్ అహ్మద్ 1980 ఎన్నికల్లో వరంగల్ లోకసభ నియోజకవర్గం నుంచి మొదటి సారి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1989, 1991, 1996 ఎన్నికల్లో హనుమకొండ లోకసభ స్థానం నుంచి వరుసగా గెలుపొందిన ఆయన 1991 నుంచి 1994 వరకు కేంద్ర పౌరసరఫరాల సహాయ మంత్రిగా, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీని వదిలి బీజేపీలో చేరాడు. 2003 నుంచి 2004 వరకు ఏడాది పాటు సౌది అరేబియా భారత రాయబారిగా పని చేశారు.

బలరాం నాయక్

2009లో పునరుద్ధరించిన మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన పోరిక బలరాం నాయక్ కూడా కేంద్ర మంత్రిగా పని చేశారు. 2012 అక్టోబర్‌లో మన్‌మోహన్ సింగ్ మంత్రి వర్గంలో కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

■ మీకు తెలుసా..?

ఆరోవంతు వస్తేనే డిపాజిట్

ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఫలానా అభ్యర్థికి డిపాజిట్ కూడా దగ్గలేదట.. డిపాజిట్ గల్లంతైన అభ్యర్థులు.. అనే మాటలు తరుచూ వినిపిస్తాయి. డిపాజిట్ అంటే ఏమిటీ? ఎప్పుడు గల్లంతవుతుంది? అనేది తెలుసుకుందాం.. నామినేషన్లు వేసినప్పుడు అభ్యర్థులు కొంత నగదును చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. ఆ డబ్బును ఎన్నికల ఫలితాలు విడుదలైన అభ్యర్థులకు తమ ధరావతు (డిపాజిట్) తిరిగి వస్తే అది గౌరవప్రదమైన ఓటమిగా లెక్కిస్తారు. అదే డబ్బులు తిరిగి రాకపోతే అభ్యర్థి డిపాజిట్ గల్లంతైందని అర్థం. ఆయా ఎన్నికలకు ఎన్నికల సంఘం డిపాజిట్ ఇంతా అని నిర్ణయిస్తుంది. ఈ మొత్తాన్ని ఆర్‌ఓ ఖజానాశాఖలో తెరిచిన ఖాతాలో జమ చేస్తారు. నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థి మొత్తం పోలైన ఓట్లలో ఆరో వంతు (16 శాతం) ఓట్లను పొందాల్సిన అవసరం ఉంటుంది. ఉదాహరణకు ఒక నియోజకవర్గంలో వెయ్యి ఓట్లే వేశారనుకుంటే ఇందులో 160 ఓట్ల కన్నా ఎక్కువ సాధించాల్సి ఉంటుంది. 16శాతం కన్నా ఎక్కువ ఓట్లు వస్తే డిపాజిట్‌గా చెల్లించిన డబ్బులను తిరిగి ఇస్తారు. లేనట్లయితే ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకుంటుంది. స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువగా డిపాజిట్లు కోల్పోవడం సర్వసాధారణం

- హనుమకొండ, ఆంధ్రజ్యోతి

నిబంధనలు విస్మరిస్తే కేసులు నమోదు

అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించరాదు

తనిఖీల్లో రూ.2 కోట్లు సీజ్ చేశాం : సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, ఏప్రిల్ 26 : ఎన్నికల కమిషన్ నిబంధనలు విస్మరిస్తే కేసులు నమోదు చేస్తామని, అనుమతులు లేకుండా ఎవరు కూడా సభలు, సమావేశాలు నిర్వహించరాదని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యలపై విలేకర్లు అడిగిన ప్రశ్నలకు అంబర్ కిషోర్ ఝా వివరించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కమిషనరేట్ పరిధిలో పలుచోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో రూ.2 కోట్ల నగదు, లిక్కర్ సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. దీనికి సరైన ఆధారాలు చూపిస్తే తిరిగి ఇవ్వడం జరుగుతుందని అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా బైక్ రేసుల విషయంలో సీరియస్‌గా తీసుకున్నామని ఆయన అన్నారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రజలు సహకరించాలని అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.









వరంగల్ అభివృద్ధికి బీజేపీని గెలిపించాలి

- పెండింగ్ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ
- కడియంతో రాజీనామా చేయించి రేవంత్ వెంటతిప్పుకోవాలని వ్యాఖ్య



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

కాళోజీ జంక్షన్, ఏప్రిల్ 26 :వరంగల్ అభివృద్ధికి కేంద్రం నిధులు పొందాలంటే ఎంపీగా బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను గెలిపించాలని, ఆయనతో పాటు కేంద్ర పెద్దలతో తనకున్న సత్సంబంధాలతో ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హామీ ఇచ్చారు. శుక్రవారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు ఇతర పార్టీల వారిచ్చిన డబ్బులను తీసుకుని బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ఢోకా ఏమీ ఉండదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాభిమానంతో కానీ ఉద్యమం చేసి కానీ ముఖ్యమంత్రి పదవిని చేపట్టలేదని దుయ్యబట్టారు. కడియం శ్రీహరిని తానే కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించానని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని శ్రీహరిని ఎందుకు అడుగలేదని ప్రశ్నించారు. ఎవరైనా ఏదేని పార్టీలో గెలిచి మరో పార్టీలోకి చేరితే పిచ్చికుక్కను కొట్టినట్లు రాళ్లతో కొట్టండని గతంలో ప్రగల్బాలు పలికిన రేవంత్‌రెడ్డి శ్రీహరి విషయంలో ఎందుకు మరిచిపోయారని ప్రశ్నించారు. తొలుత కడియంతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి తన వెంట తిప్పుకోవాలని, లేదంటే ఎవరైనా సీఎంపైన పక్కనున్న శ్రీహరిపైన రాయి విసిరితే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. తాను టీడీపీలో ఉన్నప్పుడు శ్రీహరి ఎస్సీ కాదని, దీనిపై నిజనిర్ధారణ కమిటీ వేసి ఆయన కులాన్ని నిర్ధారించాలన్న రేవంత్‌రెడ్డి, ప్రస్తుతం ఆయన కూతురు కావ్యకు ఎస్సీగా ఎందుకు టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, మంద రాజు, జన్ను దినేష్, బండారు సురేశ్, గద్దల సుకుమార్, బొక్కల నారాయణ, తిప్పన్న పాల్గొన్నారు.

'రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి'



సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 26: పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ సమక్షంలో వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తాపట్నాయక్, షేక్ రిజ్వాన్ బాషా, భవేశ్ మిశ్రాలు ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌కు పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ సాఫ్ట్‌వేర్‌ను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ రెవెన్యూ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు జిల్లాలో పాక్షికంగా ఉన్న పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన 809 పోలింగ్ కేంద్రాలకు 3,964 మందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. అందులో 988 మంది ప్రిసైడింగ్ అధికారులు, మరో 988 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1988 మంది ఇతర పోలింగ్ అధికారులున్నట్లు వివరించారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ బూత్‌ల వారీగా కేటాయిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓలు అశ్విని తానాజీ వాకడే, కె.శ్రీనివాస్, డిఎస్.వెంకన్న, రోహిత్‌సింగ్, సంధ్యారాణి, రాధికగుప్తా, వైవి.గణేష్, శ్రీనివాస్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సిద్దం దత్తు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లాలో
రూ.23.02 లక్షల పట్టివేత



జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద రూ.18లక్షల నగదును సీజ్ చేసిన పోలీసులు

మహబూబాబాద్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టుల వద్ద భారీగా నగదు పట్టుబడుతున్నాయి. తనిఖీలు ముమ్మరం కావడంతో ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా సరిహద్దుల్లోని నాలుగు చెక్‌పోస్టుల వద్ద రూ.23.02లక్షల నగదును పోలీసులు పట్టుకున్నారు. జిల్లాలోని కేసముద్రం మండలం కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు చెక్‌పోస్టు వద్ద రూ.18 లక్షల నగదు పట్టుకున్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. కేసముద్రం నుంచి నెక్కొండ వైపు వెళ్తున్న కారులో గుమస్తాగా పనిచేస్తున్న కేసముద్రానికి చెందిన హరి అనేవ్యక్తి బ్యాగులో నగదును తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న నేరడ బాల్యతండాకు చెందిన రైతు భూక్య కొండయ్య వద్ద రూ.3.50 లక్షలు లభించాయని ఎస్సై గోపి తెలిపారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్‌చేసి, ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించామన్నారు. అయితే తాను మిర్చి అమ్మగా వచ్చిన నగదును ఇంటికి తీసుకువెళ్తుండగా పట్టుకున్నట్లు బాధిత రైతు కొండయ్య ఆవేదనే వ్యక్తం చేశాడు. డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలోని జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద వాహనాల్లో తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేని రూ.లక్ష నగదును పట్టుకున్నట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండకు చెందిన వినోద్ సాహిని మినీ ట్రాలీతో ఖమ్మం వైపు వెళ్తుండగా చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలులేని రూ.లక్ష నగదు పట్టుబడింది. అలాగే మండలంలోని ముల్కలపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఓ వ్యక్తి నుంచి రూ.52 వేల నగదును పట్టుకున్నట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. ముల్కలపల్లికి చెందిన బోడ సాయికుమార్ అనే వ్యక్తి నుంచి ఎలాంటి పత్రాలు లేని రూ.52 వేల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

బయ్యారంలో...

బయ్యారం, ఏప్రిల్ 26 : ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.లక్షా 70 వేలు నగదును స్వాధీన పరుచుకున్నట్లు బయ్యారం సీఐ రవి కుమార్ తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం. శుక్రవారం రాత్రి బయ్యారం, గార్ల మండలాల సరిహద్దు సత్యనారాయణపురం క్రాస్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఇరువురు వ్యక్తులు అనుమానాస్పదంగా తారసపడటంతో తనిఖీ చేయగా.. ఓవ్యక్తి వద్ద రూ.లక్ష నగదు మరోవ్యక్తి దగ్గర రూ.70 వేలు నగదు లభ్యమైనట్లు వెల్లడించారు. నగదు లభ్యమైన వ్యక్తులు అందుకు సంబంధించి ఆధారాలు చూపించకపోవడంతో నగదును స్వాధీనపరుచుకొని, సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐపీఎస్, ట్రైనీ ఎస్సై చేతన్‌నితిన్, బయ్యారం ఎస్సై మౌలాన, గార్ల ఎస్సై జీనత్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

ఒక్క ఓటు తేడాతో...
చేజారిన పీఠాలెన్నో..!

మలుపు తిరిగిన చరిత్రకు ఒక్క ఓటే కీలకం



లింగాలఘణపురం, ఏప్రిల్ 26: అందరూ ఎదురు చూస్తున్న లోక్‌సభ ఎన్నికలు శరవేగంగా దూసుకువస్తున్నాయి.. బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచార పర్వంలో ముందుకు సాగుతున్నారు. ప్రజల ఓట్లను గంపగుత్తగా తమ బుట్టలో వేసుకునేందుకు రాజకీయ నాయకులు ఎత్తుకుపైఎత్తులు రచిస్తూనే ఉన్నారు. అయితే ఎవరు ఎటు పోతే నాకేంటి అనుకుంటూ సాధారణ ప్రజలు మాత్రం ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఓటు ప్రాధాన్యతను విస్మరిస్తూ చాలా మంది పోలింగ్‌కు దూరంగా ఉంటున్నారు. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే వజ్రాయుధమని తెలుసుకోలేకపోతున్నారు. పేద, ధనిక, పెద్ద, చిన్న లాంటి తారతమ్యాలు లేని ఓటును తమ బ్రహ్మాస్త్రంగా మలుచుకోలేకపోతున్నారు. మనం కావాలనుకున్న నాయకుడిని పీఠం ఎక్కించాలన్నా.. వద్దనుకున్న లీడర్‌ను గద్దె దించాలన్నా ఒక్క ఓటు చాలు. మన ఒక్క ఓటు సమాజంలో ఏం మార్పు తీసుకొస్తుందని నిరుత్సాహ పడొద్దు.. మనం వేసిన ఒక్క ఓటే చరిత్ర గతిని మార్చి సంచలనం సృష్టించవచ్చు కూడా.. ఒకే ఒక్క ఓటు చరిత్రను మలుపుతిప్పిన సందర్భాలు మచ్చుకు కొన్ని ఇలా..

- 1999లో కేంద్రంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఒక్క ఓటు తేడాతోనే కూలిపోవాల్సి వచ్చింది- - 2004 కర్ణాటక ఎన్నికల్లో సంతెమరహళ్లి నియోజకవర్గం నుంచి జేడీఎస్ అభ్యర్థిగా పోటీచేసిన ఏఆర్ కృష్ణ మూర్తి ఒక్క ఓటు తేడాతోనే ఓటమి పాలయ్యాడు.
- 2008 రాజాస్థాన్ ఎన్నికల్లో సీఎం అభ్యర్థి సీపీ జోషి ఒకే ఒక్క ఓటు తేడాతో ప్రత్యర్థి చేతిలో పరాజయం పాలయ్యాడు. సీపీ జోషికి 62,215 ఓట్లు రాగా ప్రత్యర్థికల్యాణ్ సింగ్ చౌహాన్‌కు 62,216 ఓట్లు వచ్చాయి. దీంతో ఒక్క ఓటు తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. అంతే కాదు ఈ ఎన్నికల్లో సీపీ జోషి తల్లి, భార్య, తన కారు డ్రైవర్ ఓటు హక్కును వినియోగించుకోలేదు. అందులోనూ కారు డ్రైవర్ ఓటేసేందుకు వెళ్లే క్రమంలో సీపీ జోషి ఏదో పనికోసం ఆపాడట. చివరకు వాళ్ల ఓట్లు పడకపోవడంతో ఓటమి పాలయ్యాడు.
- ఒక్క ఓటు తేడాతో ఇంగ్లీష్‌పై హిందీ విజయం సాధించి భారత దేశం అధికారిక భాషగా గుర్తింపు పొందింది.
- 1714లో ఒకే ఒక్క ఓటు తేడాతో కింగ్‌జార్జ్-1 ఇంగ్లాండ్ పీఠమెక్కాడు.
- 1776లో అమెరికాలో ఒకే ఒక్క ఓటు తేడాతో జర్మన్‌కు బదులుగా ఇంగ్లీష్ అధికారిక భాషగా మారింది
- 1800లో థామస్ జెఫర్సన్, 1824లో జాన్ క్విన్సీ ఆడమ్స్, 1876 రూథర్‌ఫర్డ్ హెచ్బ్‌లు ఎలక్టోరల్ కాలేజీలో ఒకే ఒక్క ఓటు తేడాతో అధ్యక్ష పదవులను అధిష్ఠించారు.
- 1923 నవంబరు 8న జర్మనీలో నాజీ పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో ఒకే ఒక్క ఓటు తేడాతో అడాల్ఫ్ హిట్లర్ ప్రత్యర్థి ఓడిపోయారు.

లక్నవరం సరస్సుకు గోదావరి జలాలు

టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం
రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

గోవిందరావుపేట, ఏప్రిల్ 26: మండలంలోని లక్నవరం సరస్సుకు గోదావరి జలాలను మళ్లించి ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి లక్నవరం సరస్సులో బోటులో విహరిస్తూ నీటిమట్టాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు జీవనాధారమైన లక్నవరం సరస్సులోకి త్వరలోనే గోదావరి జలాలను మళ్లించి రెండు పంటలకు సాగునీటిని అందిస్తామని అన్నారు. ప్రస్తుత వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో అనేక చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో ఎండిపోవడంతో పంటలు వేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరలోనే రామప్ప రిజర్వాయర్ నుంచి కాసిందేవిపేట మీదుగా కెనాల్ ద్వారా లక్నవరం సరస్సులోకి నీటిని మళ్లించి గోవిందరావుపేట మండలాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. కెనాల్ పనులను పూర్తి చేయించి రైతులకు సాగునీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు పాల్గొన్నారు.


బోటులో విహరిస్తున్న మంత్రి సీతక్క

తెలంగాణ ద్రోహులకు బీఆర్ఎస్ టికెట్లు

మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అజ్మీరా సీతారాం నాయక్

గూడూరు, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్‌లో తెలంగాణ ద్రోహులకు టికెట్లు ఇచ్చారని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ ఆరోపించారు. గూడూరులోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఉద్యమకారుడునని, తనకు టికెట్ ఇవ్వకుండా కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్నారన్నారు. బీఆర్ఎస్‌ను బొందలగడ్డగా మార్చడానికి కేసీఆర్ కారణమని వ్యాఖ్యానించారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వేదావులతో కలిసి కేసీఆర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తే తమకు మిగిలింది శూన్యమన్నారు. కడియం శ్రీహరి, కేశవరావు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడంలో వీరిపాత్ర ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. వారి కుటుంబాలకు కేసీఆర్ పదవులు ఇచ్చారని, ఆయన నుంచి తాను ఒక్కరూపాయి కూడా తాను ఆశించలేదన్నారు. సమాజ శ్రేయస్సు కోసమే రాజకీయాల్లో ఉంటున్నానని చెప్పారు. ప్రాంతీయ పార్టీలతో అభివృద్ధి జరగదన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలు విజయవంతం కాలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. బలరాం నాయక్ గెలిచినా .. ఓడినా.. ప్రయోజనం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. ఎంపీగా ఆయన ప్రాతినిధ్యం వహించిన రోజుల్లో పార్లమెంట్‌లో ఏ ఒక్కరోజు కూడా రాష్ట్ర సమస్యలపై మాట్లాడలేదన్నారు. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలు ఆదరించి మూడోసారి మోదీని ప్రధాని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమా వేశంలో మాజీ జడ్పీటీసీ ధర్మారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు రాచ కొండ కొమురయ్య, గుండెబోయిన మల్లేష్, మేరెడ్డి సురేందర్, వద్దిరాజు రాంచందర్‌రావు, సమ్మెట సుధాకర్, బత్తుల లక్ష్మణ్, పగడాల నాగరాజు, రాంబాబునాయక్, చెల్పూరి శ్రీశైలం, మేర్గు మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత


సమావేశంలో మాట్లాడుతున్న మాలోతు కవిత

మంగపేట, ఏప్రిల్ 26: అమలు కాని మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత అన్నారు. మంగపేట మండలంలోని రాజుపేటలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి హాజరయ్యారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు ఈ పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించి అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్ ప్రజలను మోసగించిందని ఆరోపించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. గతేడాది వానాకాలంలో సాగు చేసిన వరి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని దుయ్యబట్టారు. కేసీఆర్ పాలనలో మండు వేసవిలోనూ చెరువులు మత్తడి పోశాయని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో చుక్కనీరు లేక చెరువులు వెలవెలబోతున్నాయని అన్నారు. పేదింటి ఆడ బిడ్డలకు సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి కింద రూ1,00,116 అందిస్తే, లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేటికీ చేయలేదన్నారు. ఓటు వేసేముందు ప్రజలు ఆలోచించాలని కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో మాలోతు కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తిమ్మంపేటలో శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

ఈజీఎస్ పనులకు కూలీలను తరలించాలి

• **భూపాలపల్లి కలెక్టర్ భవేష్‌మిశ్రా**

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 26: ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనులకు కూలీలు పెద్ద సంఖ్యలో తరలించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ పథకం పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల నిర్వహణ తదితర అంశాలపై డీపీవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్, విద్యాశాఖ అధికారులతో ఆయన కలెక్టరేట్‌లో శుక్రవారం సమావేశమయ్యారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికీ జాబ్ కార్డులు జారీ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రతి కుటుంబానికీ 100 పనిదినాలు తగ్గకుండా పనులు కల్పించాలన్నారు. ప్రతి జీపీ పరిధిలో 200లకు తగ్గకుండా కూలీలు ఉపాధిహామీ పనులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కూలీలకు తాగునీరు, షేడ్‌నెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలన్నారు. హెచ్‌ఎంలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అంతకుముందు ఇటీవల మృతి చెందిన కర్కపల్లి జీపీ కార్యదర్శి శ్రావణికి సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో నారాయణరావు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో నరేష్, గ్రిడ్ ఈఈ మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలు ఇవ్వని బీజేపీ సర్కారు

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందనారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న చందనారెడ్డి

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 26: ఏడాదికి యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ.. తన పదేళ్లపాలనలో కనీసం పది లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందనారెడ్డి విమర్శిం చారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు భట్టు కర్ణాకర్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చందనారెడ్డి మాట్లాడుతూ బీజేపీ పాలనలో నిరుద్యోగం పెచ్చుమీరిందన్నారు. యువతకు ఉపాధి అవకా శాలు కల్పించడంలో మోదీ సర్కారు విఫలమైందని విమర్శించారు. గతంలో భారత సైన్యంలో పనిచే యాలని యువతరం గర్వంగా కలలు కనేదని అన్నారు. కానీ, మోదీ ప్రభుత్వం అగ్నిపథ్ పేరుతో శాశ్వత ఉద్యోగాలను ముగించడంతో ఆ ఉత్సాహాన్ని కోల్పోయిం దన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికా రంలోకి వస్తే యువతకు ఉద్యోగాలతో పాటు సామాజిక భద్రత ఉంటుందన్నారు. పేపర్ లీకే జీల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. సమా వేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టెవాడ సురే ష్, నాయకులు సరోవరం, అఖిల్, అనురాగ్, తిల క్, మహేందర్, సాయి, విఘ్నేష్ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శివాని విద్యార్థుల ప్రభంజనం


కే. పృథ్వీరాజ్


ఎం. మనోజ్


జి. హర్విన్


డి. అఖిల్


బి. బన్ని

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26 : జేఈఈ మెయిన్ 2024 ఫలితాల్లో శివాని విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి, ప్రిన్సిపాల్స్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్ తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలు సాధించడం శివాని విద్యార్థులకే సాధ్యమన్నారు. కె.పృథ్వీరాజ్ 316వ ర్యాంక్, ఎం.మనోజ్ 756, డి.అఖిల్ 1719, బి.బన్ని 2570, జి.హర్విన్ 3084, బి.ప్రవీణ్ 3912, సిహెచ్.అభిషేక్ నాయక్ 7122, జే.యాకేష్ 7238, బి.రాజు 7672 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు అనేక మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి మరోమారు కళాశాల పేరు ప్రఖ్యాతలు చాటినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు టి.రాజు, ఎస్.రమేశ్, ఏ.మురళీధర్, వి.సురేశ్, ఎస్.సంతోష్‌రెడ్డి అభినందించారు.

పోస్టల్ బ్యాలెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రమిశ్రా

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 26: పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాల్‌లో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్‌తో శుక్రవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 85ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. మే 3 నుంచి 8వ తేదీలోగా వారి ఓటును నమోదు చేయాలన్నారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటరు ఫెసిలిటేన్ సెంటర్ల ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఫారం 13ఏ, 13బి, 13సీలలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్, అటెస్టెడ్ సంతకంతోపాటు వివరాలను సరైన విధంగా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజూ పోస్టల్ బ్యాలెట్ వివరాలను రిజిష్టర్‌లలో నమోదుచేసి సరైనవిధంగా నిర్వహించి రిపోర్టును సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ఇంటినుంచి ఓటువేసే ప్రక్రియను వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, స్థానిక తహసీల్దార్ విజయభాస్కర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో పీఆర్ ఏఈ మృతి

ములుగు, ఏప్రిల్ 26: పంచాయతీరాజ్ శాఖలో ములుగు ఏఈగా పనిచేస్తున్న బొల్లంపల్లి సుధాకర్(54) శుక్రవారం మృతిచెందారు. ములుగు మండలం మల్లంపల్లికి చెందిన సుధాకర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ కన్నుమూశారు. అంబేద్కర్ వాదిగా సుధాకర్ సుపరిచితుడు. ఆయనకు భార్య ఉమాదేవి, ముగ్గురు కుమారులున్నారు.


సుధాకర్ (ఫైల్)

సీఎంఆర్ చెల్లించని రైస్ మిల్లు యజమానిపై కేసు

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 26: ప్రభుత్వానికి కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) చెల్లించకుండా తాత్సారం చేస్తున్న కాటారం మండలం దామెరకుంటకు చెందిన శ్రీ ఆర్ఎస్ ఫుడ్ ప్రొడక్ట్స్ మిల్లు యజమానిపై పోలీసు కేసు నమోదైనట్లు సివిల్ సప్లయ్ డీఎం రాఘవేందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2022-2023 వానాకాలం సీజన్‌కు సంబంధించి 3,465 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లుకు కేటాయించగా 2,322 మెట్రిక్ టన్నులు బియ్యం సీఎంఆర్ కింద ఇచ్చి ఇంకా 318 మెట్రిక్ టన్నుల బియ్యం చెల్లించలేదని పేర్కొన్నారు. 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించి 934 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయిస్తే నేటి వరకు ఎలాంటి సీఎంఆర్ రాలేదని తెలిపారు. దీంతో మిల్లును తనిఖీ చేయగా ధాన్యపు నిల్వలు లేవని తెలిసిందని, ప్రభుత్వానికి సకాలంలో సీఎంఆర్ చెల్లించకుండా రూ.4కోట్ల నష్టం కలిగించారని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు కాటారం పోలీస్‌స్టేషన్‌లో మిల్లు యజమాని రవికాంత్‌పై ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేశారని తెలిపారు.

ట్రాలీ ఆటో ఢీకొని వృద్ధుడి మృతి


మల్లయ్య మృతదేహం

కాటారం, ఏప్రిల్ 26: ట్రాలీ ఆటో ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ధన్వాడ-కిష్టంపేట గ్రామాల మధ్యలో కాటారం-మంథని రహదారిపై శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. ధన్వాడ గ్రామానికి చెందిన ఆత్కూరి మల్లయ్య(70) రోడ్డు వెంట నడుచుకుంటూ కిష్టంపేటకు వెళ్తున్న క్రమంలో కాటారం వైపు వెళ్తున్న టాటాఏస్ ట్రాలీ వాహనం వెనక నుంచి ఢీకొంది. దీంతో మల్లయ్య రోడ్డుపై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. డ్రైవర్ ఆపకుండా ఆటోను గట్లకుంట వైపు వెళ్లాడు. విషయం తెలుసుకున్న ఎస్సై అభినవ్ సంఘటన స్థలాన్ని సందర్శించి ఆటోను పట్టుకున్నాడు.

కమ్మ సేవా సంఘం అధ్యక్షుడిగా ఉమామహేశ్వర్‌రావు



గోవిందరావుపేట, ఏప్రిల్ 26: కాకతీయ కమ్మ సేవాసంఘం నూతన కమిటీని శుక్రవారం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలడుగు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా తలసిల వెంకటేశ్వర్‌రవు, ప్రధాన కార్యదర్శిగా తలసిల గోపి, కోశాధికారిగా గోగినేని వెంకటేశ్వర్, సభ్యులుగా కొట్టా వెంకటేశ్వర్‌రావు, కోటారు విజయభాస్కర్, జాలిపర్తి రామారావు, కొనసాని శ్రీనివాసరావు, తుమ్మల శివ ఎన్నికయ్యారు.

విద్యుత్ ఉచ్చుల నిర్మూలనకు సహకరించాలి : డీఎస్పీ

కాటారం, ఏప్రిల్ 26: విద్యుత్ ఉచ్చుల నిర్మూళనకు అందరూ సహకరించాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి కోరారు. అన్నారు. డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం హార్డ్‌వేర్ షాపుల యజమానులతో ఆయన సమావేశమయ్యారు. అడవుల్లో కొందరు ఇష్టారాజ్యంగా విద్యుత్ ఉచ్చులు బిగించి వన్యప్రాణులు, మనుషులు, పశువుల ప్రాణాలను హరిస్తున్నారని, వారికి ఎవరూ సహకరించొద్దని అన్నారు. ఎలక్ట్రిక్, సెంట్రింగ్ వైర్ అమ్మకాల వివరాలను షాపుల యజమానులు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. కొనుగోలు చేసే వారి ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాటారం ఎస్సై అభినవ్ పాల్గొన్నారు. అలాగే కాటారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్ పరిధిలోని అటవీ, పోలీస్, విద్యుత్‌శాఖల అధికారులతో డీఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించారు. అడవిలో ఉచ్చులను నివారించడానికి, వన్యప్రాణుల మాంసం మాఫియాకు చెక్ పెట్టడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు, కాటారం ఎఫ్ఆర్వో కిరణ్‌కుమార్, కాటారం, కొయ్యూర్, మహముత్తారం, కాళేశ్వరం, పలిమెల ఎస్సైలు అభినవ్, హరిశేఖర్, నరేష్, మహేందర్, భవానిసేన్, తమా షారెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌రాజు, డిప్యూటీ రేంజర్లు, ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

జంపన్నవాగును పరిశీలించిన అధికారులు

మేడారం, ఏప్రిల్ 26: తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామ శివారు జంపన్నవాగులో నిరూపయోగంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రదేశాన్ని సంబంధిత శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. నాబార్డు సంస్థ ఆధ్వర్యంలో 2005లో రూ.1.44కోట్లతో నిర్మించిన ప్రాజెక్టుతో సుమారు 550 ఎకరాల వ్యవసాయ భూమి సాగు అయ్యేది. యంత్రాలు పాడవ్వడం, అధికారులు పట్టించుకోకపోవడంతో పదేళ్లుగా నిరూపయోగంగా ఉంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ సీఈ ఖాడా పీవీఏ ప్రసాద్, ఈఈ నారాయణ, రాజయ్య ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టి సాగునీరు అందించేందుకు అధికారులు పరిశీలించారు. ఈ పనులకు సుమారు రూ.50 లక్షలు అవసరమని ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు వెల్లడిం చారు. లిఫ్ట్ ఇరిగేషన్‌తో 250 మంది రైతులు మేలు జరుగుతుందని తెలిపారు. అధికారుల వెంట ఆయకట్టు కమిటీ చైర్మన్ జీడి బాబురావు, భాస్కర్‌రెడ్డి, మొగిళి ఉన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 26: మండలంలోని యాకన్నగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా బాధితురాలు రాణికి రూ.5వేల నగదుతోపాటు రూ.3వేల విలువచేసే నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సమ్మయ్య, రాజ్‌కుమార్, శ్రీను, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

కాటారం, ఏప్రిల్ 26: కాటారం మండలంలోని గంగారం, గట్లకుంట, మల్హర్ మండలంలోని కొయ్యూరు, అడ్వాలపల్లి గ్రామాల పరిధిలో గుడుంబా స్థావరాలపై కాటారం, భూపాలపల్లి ఎక్సైజ్, జిల్లా టాస్క్‌ఫోర్స్ (డీటీఎఫ్) అధికారులు సంయుక్తంగా శుక్రవారం దాడులు నిర్వహించారు. కాటారం ఎక్సైజ్ సీఐ టి.నరేందర్, భూపాలపల్లి సీఐ రమ్యారెడ్డి, డీటీఎఫ్ సీఐ రాజసమ్మయ్య, ఎక్సైజ్ ఎస్సైలు బి.కిష్టయ్య, రబ్బాని విస్తృతంగా తనిఖీలు చేసి. గుడుంబా తయారీకి పులియబెట్టిన సుమారు 3 వేల లీటర్ల చక్కెర పానకాన్ని పారబోశారు. రెండు బైక్‌లు, 45లీటర్ల గుడుంబా, 50కిలోల చక్కెర, 50కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. గుడుంబాను తయారు చేస్తుండటంపై ఆరు కేసులు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

బీజేపీ ఇన్‌చార్జ్‌ల నియామకం

కాటారం, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మండల ఇన్‌చార్జిలను ఆ పార్టీ నియమించింది. కాటారం మండల కేంద్రానికి చెందిన దుర్గం తిరుపతి మహాముత్తారం మండలం, బొమ్మన భాస్కర్‌రెడ్డి మహదేవపూర్ మండలం, కొత్తపల్లికి చెందిన పాగె రంజిత్ మల్హర్ మండలానికి ఇన్‌చార్జిలుగా నియమితులయ్యారు. బీజేపీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం మండల ఇంచార్జిగా యామన్ పల్లికి చెందిన పిలమర్రి సంపత్, పలిమెల మండలానికి మహదేవపూర్‌కు సిరిపురం శ్రీమన్నారయణ ఇంచార్జిలుగా వ్యవహరించనున్నారు.

ఐలాపూర్‌లో కార్డన్‌సెర్చ్

కన్నాయిగూడెం, ఏప్రిల్ 26 : మండలంలోని ఐలాపూర్ గొత్తికోయగూడెంలో పోలీసులు శుక్రవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఎస్సై ఎం.సురేష్ నేతృత్వంలో సోదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దని, సంఘ విద్రోహ శక్తులకు సహకరించొద్దని అన్నారు. గొత్తికోయ పిల్లకు బిస్కట్స్ పంపిణీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సోలం కోసయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 3 వేల ఆర్థిక సాయం అందించారు.



వెంటనే కావలెను
★ మహబూబాబాద్, వరంగల్ నందు గల ShowRooms నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను మరియు ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. జీతం : 10,000/- to 15,000/- ESI, EPF. Cont : 6309922606, 9848022608
AJW-0375

WANTED TEACHERS
★ Wanted Teachers to teach Pre Primary, Primary, High School All Subjects & Wardens (M/F). New Vision High School, Laknepally, Wgl. Cell : 9550633624, 9849464761.
AJW-188069

WANTED
★ Wanted Sales Man, భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి లైన్ సేల్స్‌మెన్స్ కావలెను. Phone Call Timings 11 am to 6 pm. Cell : 9396991649
AJW-188068

WANTED
★ హనుమకొండలో గల రామప్ప కళాశాల నందు కిచెన్ మరియు హాస్టల్లో పని చేయుటకు భార్యా భర్తలు (4) మరియు ఆడవారు (6) కావలెను. జీతంతో పాటు వసతి. సం.ప్ర. : 7702364698
AJW-14232

WANTED
★ డిగ్రీ పూర్తి చేసి జాబ్ ఎక్స్పీరియన్స్ లేనటువంటి యువతి కావలెను. హనుమకొండ. జీతం : 9000/- సం.ప్ర. : 9160210555
AJW-188072

WANTED
★ Receptionist, Sales Executives, Computer operator, Accountant, Managers, for Hanamkonda & Bhupalpally location. Male or female for Select Bajaj Showroom. Contact : 7702611220.
AJW-2218

PLOT FOR SALE
★ ఆరేపల్లి ప్రతిమ హాస్పిటల్ & NSR కు దగ్గరలో NH కు 20 మీటర్ల దూరంలో 150 గజ. నుండి 1000 గజ. ప్లాట్లు మరియు కమర్షియల్, వ్యవసాయ భూములు అమ్మబడును. సంప్ర. 9281131001
AJW-3858

TO-LET
★ కిషన్‌పుర మ్యాక్స్ షోరూం వెనుక లిఫ్ట్ పార్కింగ్ సౌకర్యాలున్న కొత్త 2 BHK ఫర్నిష్డ్ ఫ్లాట్ కిరాయికి కలదు. సంప్ర: 9440556076
AJH-002363

HOME TUITIONS
★ Maths లో Fail లా? Inter 1st & 2nd Year only Two Weeks లో Pass అయ్యే విధంగా Maths లో Poor రా? Basics తో సహా నేర్పించబడును. సంప్ర. 8106805777, 7989078274
AJW-188027

TUITIONS
★ Tuitions for Regular / Backlog Students for Intermediate, B.Tech Students for all Branch Students. 100% Pass assistant couse. Kaleshwari Institute of Maths & Science, WGL. Cell : 9032857572, 8188050481
AJW-188071

CHANGE OF NAME
★ I, MEHER UNISSA BEGUM (Old Name) H.No. 2-4-1032, Gokul Nagar, Hanumakonda, T.S. have changed my name as MEHER UNISSA BEGUM to MEHER UNNISA BEGUEM (New Name) W/o. SYED ABDUL QUADIR HUSSAINI in all my Records.
AJW-188073

CHANGE OF NAME
★ I, GOPAL THANNERU (Old Name) H.No. 35-7-575, Gopalapuram, NGO's Colony-2, Hanumakonda, T.S. have changed my name from GOPAL THANNERU to GOPAL TANNERU (New Name) S/o. KOLLAIAH TANNERU in all my Records.
AJW-188073

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు


తిమ్మంపేటలో ధ్వజస్తంభ ప్రతిష్ఠకు హాజరైన భక్తులు

మంగపేట, ఏప్రిల్, 26: మండలంలోని తిమ్మంపేటలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నాలుగురోజులపాటు వైభవంగా జరిగాయి. శ్రీ మహాలక్ష్మి సహిత శ్రీరామలక్ష్మణ, హనుమాత్ కోదండ రామస్వామి, మూలమూర్తి, ఉత్సవబింబ, శిఖర, భక్తానేంజనేయ ఆలయంతో పాటు ధ్వజస్తంబ, జయ, విజయ(ద్వారపాలక) యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలు ఈనెల 23 నుంచి 26 వరకు కొనసాగాయి. చివరి రోజు శుక్రవారం ఆలయ కుంభాభిషేకం, నాభిశిల(బొడ్రాయి) ఏకదశ వర్షోత్సవం కార్యక్రమాలను భద్రచలంలోని శ్రీసీతారామా చంద్రస్వామి దేవస్థానం విశ్రాంత పురోహితుడు పొడిచేటి రామాచంద్రాచార్యులు ఆధ్వర్యంలో పురోహితులు కోటి శ్రీమన్నాయణాచార్యులు, అమవరాది మురళీకృష్ణామాచార్యులు, చక్రవర్తుల పూలగవాచార్యులు, కాండూరి భరధ్వాజాచార్యులు, ప్రతాపురం వెంకటాచార్యులు, అరుట్ల మునిధిపాచార్యులు, అమరవాది రామనర్సింహాచార్యులు, పొడిశెట్టి అభిరామాచార్యులు, చక్రవర్తుల వమన్‌రామన్‌చార్యులు పంచగవ్య హోమాలు నిర్వహించారు. యాగశాల వద్ద అగ్నిప్రతిష్ఠ హోమాలను, పంచగవ్యం, వాసం, క్షీరాభివాసం తదితర కార్యక్రమాలు జరిగాయి. గ్రామంలో నాలుగు రోజులపాటు గ్రామ దేవతల విగ్రహాలను కూడా ప్రాణ ప్రతిష్ఠలను చేశారు.

నేటి నుంచి బీరమయ్య జాతర

వాజేడు, ఏప్రిల్ 26: తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన లొటపెటగండి వద్ద ప్రతి ఏటా నిర్వహించే బీరమయ్య జాతర శనివారం ప్రారంభం కానుంది. 29వ తేదీ వరకు జరుగనున్న ఈ జాతరకు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల భక్తులతోపాటు ఒడిశా నుంచి పెద్దసంఖ్యలో రానున్నారు. శనివారం రాత్రి కడేకల్ నుంచి లక్ష్మీదేవర, పెద్దగంగారం నుంచి సారలమ్మలను లొటపెటగండి వరకు తీసుకురావడంతో జాతర ప్రారంభమవుతుంది. ఆదివారం ఉదయం గంగస్నానం అనంతరం భక్తులు బీరమయ్యకు మొక్కులు చెల్లించుకుంటారు. సోమవారం పూజారులు జాతరతంతును గిరిజన సంప్రదాయ ప్రకారం ముగిస్తారు. టేకులగూడెం, కడేకల్, కృష్ణాపురం, పెద్దగంగారం గ్రామాలకు చెందిన గిరిజనులు ఈ జాతర తంతును కొనసాగిస్తారు. ఈజాతరకు ప్రభుత్వం ఎటువంటి సదుపాయాలు కల్పించకపోయినప్పటికీ నాలుగు గ్రామాల గిరిజనులే తాగునీరు, తదితర సదుపాయాలు ఏర్పాటు చేసి వలంటీర్లుగా భక్తులకు సేవలందిస్తారు. జాతర సందర్భంగా భద్రాచలం నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.


బీరమయ్య గద్దె

ఫా‘రెస్టు’ డిపార్ట్‌మెంట్!

అటవీ శాఖ అధికారుల్లో కొరవడిన సమయ పాలన


ఏవో కార్యాలయంలో 11 గంటలైనా తెరుచుకోని తలుపులు


ఖాళీగా ఉన్న ఫారెస్టు అధికారి కుర్చీ

కాకతీయఖని, ఏప్రిల్ 26: అటవీ శాఖలో సమయపాలన కొరవడింది. కొంతమంది అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. కార్యాలయాలకు ఎప్పుడొస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఫీల్డ్‌స్టాఫ్‌కు, ఆయా పనుల నిమిత్తం వచ్చే వారికి కొంతమంది అధికా రులు అందుబాటులో ఉండటం లేదు. నాలుగు రోజులుగా అటవీ శాఖ కార్యాలయాన్ని పరిశీలించగా ఈ నిర్లక్ష్యం కనిపించింది. పలు కార్యాల యాల్లో ఉదయం 11, 12 గంటల వరకు కూడా తలుపు తెరుచుకోవడం లేదు. ఏవో కార్యాలయంలో శుక్రవారం కూడా అలాంటి నిర్లక్ష్యమే కనిపించింది. ఉదయం 11.30 గంటల వరకు కూడా సిబ్బంది తాళాలు తీయ లేదు. సూపరింటెండెంట్ కుర్చీ ఖాళీగా దర్శనమిచ్చింది. సిబ్బంది కూడా సకాలంలో చేరుకోలేదు. దీంతో ఫీల్డ్ స్టాఫ్ వేచి చూడక తప్పలేదు.

స్థానికంగా నివాసం ఉండక..

ఫారెస్టు కార్యాలయాల్లో ఉద్యోగులు కొందరు స్థానికంగా ఉండటం లేదని తెలుస్తోంది. 50 నుంచి 100 కిలో మీటర్ల దూరంలో నివాసం ఉంటూ అప్ అండ్‌డౌన్ చేస్తున్నట్టు సమాచారం. మధ్యాహ్నం 12గంటలకు కార్యాలయానికి వచ్చి సాయంత్రం 5గంటల లోపే తిరిగి వెళ్తున్నట్లు తెలిసింది. రోజుకు 8గంటలు పనిచేయాల్సిన ఉద్యోగులు ఐదు గంటలు మాత్రమే పనిచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కార్యాలయంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడం వల్లే ఎవరెప్పుడొస్తున్నారో తెలియడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.